విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

రంగిశెట్టి రమేష్‌కు లలిత కళా సేవారత్న

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధి లోని చిలువూరు గ్రామానికి చెందిన రంగిశెట్టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రంగిశెట్టి రమేష్ బాబుకు లలిత కళ సేవారత్నను మంగళవారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గంగా శ్రీ రచయితగా లలిత కళ సేవా రత్న అవార్డును అందుకున్నానన్నారు. నరసరావుపేటలోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో విశ్వ జననీ ఫౌండేషన్ వారు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు, రచయితలకు, కవులకు, సేవామూర్తులకు, సత్కారం అందించారు. నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం ఆధ్వర్యంలో అవార్డును ప్రదానం చేశారు. సినీ ఆర్టిస్ట్ గీతా సింగ్, జబర్దస్త్ టీవీ ఆర్టిస్ట్ అప్పారావు, విశ్వజని ట్రస్ట్ చైర్మన్ మామిడి అనిత రెడ్డి తదితరులు రంగిశెట్టి రమేష్‌ను కొనియాడారు.

7న ఎన్జీ రంగా జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-పొన్నూరు : రైతుబంధు బెస్ట్ పార్లమెంటేరియన్ ఎన్జీ రంగా 122వ జయంతి ఉత్సవాలు ఈ నెల 7న ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక నిడుబ్రోలు ఎన్జీ రంగా స్వగృహస్త్రలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మొదటగా ఎన్జీ రంగా సమాధికి పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించిన అనంతరం ఎన్జీ రంగా నిడుబ్రోలు గోభూమిలో సభా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశిష్ట అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాదీశ్వర రావు, డాక్టర్ యలమంచిలి శివాజీ, మాజీ ఎమ్మెల్యే గౌతమ్ శ్యామ్ సుందర శివాజీ, పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్యలతోపాటు వ్యవసాయ పరిశోధకులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామినేని కిషోర్ బాబు, బొద్దులూరి రంగారావు, గోగినేని వెంకటేశ్వరరావు, నన్నపనేని ప్రభాకరావు, ఆకుల జానకి బాబు, గురు బాలు, టీచర్ రామ్మోహన్‌రావు, కోసరాజు వెంకటరాయుడు, డాక్టర్ సజ్జ హేమలత తదితరులు పాల్గొన్నారు.

అవినీతిరహిత సమాజానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులు అవినీతికి వ్యతిరేకంగా సమాజంలో పౌరులుగా ఎదగాలని తద్వారా దేశం అన్ని రంగాలలో పురోభివృద్ధి చెందుతుందని అవినీతి నిరోధక శాఖ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.నాగరాజు అన్నారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ కాన్సెప్ట్ పాఠశాలలో గుంటూరు రేంజ్ యాంటీ కరప్షన్ బ్యూరో ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్న సీఐ నాగరాజు మాట్లాడుతూ అవినీతితో కూడిన సమాజం ద్వారా మానవీయ విలువలు దిగజారి అశాంతి, అలజడులు చేరుకుంటాయని, తద్వారా ఆ దేశంలో అన్ని వ్యవస్థలు కుప్పకూలిపోతాయని అన్నారు. అవినీతిని కట్టడి చేసేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో వెబ్‌సైట్, టోల్ ఫ్రీ, ఉన్నతాధికారుల ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉంచామని చెప్పారు. గుంటూరు రేంజ్ విజిలెన్స్ ఎస్పీ, ఏఎస్పీ జె.వెంకట్రావు ఆధ్వర్యంలో అవినీతి వ్యతిరేక వారోత్సవాలు పాఠశాలలు, కళాశాలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సీఐ రవిబాబు, పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్ర నాగ్, ప్రిన్సిపల్ నాయుడు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాయుగుండ ప్రభావంతో ఆందోళనలో పత్తి రైతు

విశాలాంధ్ర-తాడికొండ : వాయుగుండ ప్రభావంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలపటంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ ఏడాది మండలంలో 7742 ఎకరాలలో రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. పంట ఏపుగా పెరిగి కాయ దశకు చేరింది. అయితే ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి సగం పత్తి పంట దెబ్బతిని పంట దిగుబడి తగ్గింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే ఎకరాకు 16 నుంచి 20 క్వింటాల వరకు దిగుబడి వస్తుంది. ఇటీవల కురిసిన వర్షాలకు పంట దెబ్బతిని ఎకరాకు ఆరు ఏడు క్వింటాల కంటే దిగుబడి రాని పరిస్థితి ఉంది. గోరుచుట్టు మీద రోకలి పోటులా మరోసారి వాయుగుండం ప్రభావంతో వర్షాలకు పంట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీపై జనసేన నేతల ఫిర్యాదు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇప్పటంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రసంగిస్తున్నపుడు పవర్ కట్ అయిన సమయంలో స్థానిక వైసీపీ కార్యకర్తలు తమ అధినేత పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలు చింపివేసి పేడ కొట్టారంటూ జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. ఇప్పటం గ్రామ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తల ఆగడాలు ఏ విధంగా ఉన్నాయో మండలంలో అందరికీ తెలుసని, ఉద్దేశపూర్వకంగా కరెంటు కట్ చేసి ఫ్లెక్సీ చింపారని ఆరోపించారు. తమకు తగిన న్యాయం జరగకపోతే దానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తమ నాయకుల దృష్టికి తీసుకువెళ్లతామని అన్నారు. జనసేన మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, శెట్టి రామకృష్ణ, ఇప్పటం గ్రామ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

పేదలను ఆదరించడం మనందరి బాధ్యత

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఆర్థికంగా చితికి పోతున్న పేద కుటుంబాలను ఆదరించడం మనందరి బాధ్యతని వైకాపా రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి తిప్పారెడ్డి రామకృష్ణారెడ్డి అన్నారు. క్రీస్తు నగర్‌కు చెందిన కువ్వారపు యేసు కుటుంబానికి అల్లంవారి పాలెంకు చెందిన కొమ్మా లింగారెడ్డి రు.6వేలు ఖర్చుతో బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తిప్పారెడ్డి రామకృష్ణారెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొని లింగారెడ్డి ఆదరాభిమానాన్ని అభినందించారు. నాయకులు చిట్టా అంజిరెడ్డి, దాసరి సురేష్, రేపూడి రంజన్‌బాబు, బొడపాటి అంజిరెడ్డి, లింగారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైద్యసేవలు ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఉన్నతమైన వైద్యసేవలను అత్యంత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని చేపట్టిందని వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం అన్నారు. మండలంలోని కొత్తలూరు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సచివాలయంలో 56 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను సందర్శించి ఆరోగ్య సలహాలు అందజేశారు. విద్యార్థులకు పౌష్టికాహార లోపాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 104 డాక్టర్ శ్రీకాంత్, ఎంఎల్‌హెచ్‌పీ సంకీర్తన, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ చెన్నంశెట్టి ప్రసాదు, వెల్ఫేర్ అసిస్టెంట్ వాసంతి పాల్గొన్నారు.

మొండి బకాయిదార్లపై ఆర్‌ఆర్ యాక్ట్: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు : నగరపాలక సంస్థకు దీర్ఘకాలంగా పన్ను చెల్లించని మొండి బకాయిదార్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్(ఆర్‌ఆర్‌యాక్ట్) నోటీసుల జారీకి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో పన్ను వసూళ్లు, అండర్ అసెస్మెంట్, అన్ అసెస్మెంట్ ద్వారా పన్ను విధింపు, షాప్స్ లీజులు, నీటి కుళాయిల సర్వే, రెవెన్యూ కోర్ట్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు, డిప్యూటీ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ కార్పొరేషన్‌లో లేని విధంగా గుంటూరు నగరపాలక సంస్థకు రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలుకు ప్రత్యేక అనుమతులు ఉన్నప్పటికీ 2000 సంవత్సరంలో మాత్రమే అమలు చేశారని, నగరపాలక సంస్థకు దీర్ఘ కాలికంగా బకాయిలు చెల్లించని మొండి బకాయిదా ర్లను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల వారీగా ఆస్తి పన్ను, ఖాళీ స్థల పన్నువారీగా మొదటి 10 మంది బకాయిదార్లను గుర్తించి రెవెన్యూ రికవరీ నోటీసులను సిద్ధం చేసి, జారీకి చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్‌ని ఆదేశించారు. నోటీసుల జారీ విషయంలో నిబంధనలను పక్కాగా పాటించాలన్నారు. అనంతరం నగరంలో అండర్ అసెస్మెంట్లు, అన్ అసెస్మెంట్లు గుర్తించామని, ఇక నుంచి పన్ను విధింపుపై ఉపేక్షిం చబోమని, వినియోగం మేరకు పన్ను తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. 7 రోజుల్లో గడువు కేటాయిస్తున్నామని, సచివాలయాల వారీగా అడ్మిన్లు ఉదయం 8 గంటలకే వార్డుల్లో పర్యటించి అండర్, అన్ అసెస్మెంట్‌ల ప్రక్రియను డ్రైవ్ మోడ్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలో కమర్షియల్ భవనాల్లో నివాస కుళాయి వినియోగంలో ఉన్న అసెస్మెంట్‌లను ఎమినిటి, అడ్మిన్ కార్యదర్శులు వారం రోజుల్లో సర్వే చేసి రోజువారీ నివేదిక డిప్యూటీ కమిషనర్లకు, అదనపు కమిషనర్, కమిషనర్ చాంబర్‌కు ఇవ్వాలని, నివేదిక మేరకు మీటర్ కుళాయి ఏర్పాటుకు ఎస్ఈకి పంపాలన్నారు. టీడీఆర్ బాండ్ల జారీ సమయంలో సదరు స్థల యజమాని నగరపాలక సంస్థకు బకాయిలన్నీ చెల్లించి, రెవెన్యూ అధికారులతో ధృవీకరణ ఎన్ఓసీని ఇస్తేనే బాండ్లు జారీ చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆర్ఐల వారీగా నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్‌లు, షాప్స్ లీజులు, రెన్యువల్స్ వివరా లను, కోర్ట్ కేసులపై సమగ్ర నివేదికను తదుపరి సమావేశం నాటికీ ఇవ్వాలని రెవెన్యూ విభాగ సూప రింటెండెంట్‌ను ఆదేశించారు. వార్డ్ సచివాలయాల పర్యవేక్షణపై నోడల్ అధికారులకు ప్రత్యేక అవగా హన సమావేశం ఏర్పాటు చేయాలని, సచివాలయ సిబ్బంది పూర్తి స్థాయి విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఆర్ఓలు బాలాజీ, బాష, రవికుమార్, పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ సమగ్రాభివృద్ధిపై రాష్ట్ర స్థాయి సెమినార్

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిపై త్వరలో గుంటూరు నగరంలో రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. గుంటూరులోని జన చైతన్య వేదిక కార్యాలయంలో లక్ష్మణరెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, వ్యవస్థాపక సౌకర్యాలు, ఉపాధి కల్పనపై వివిధ రంగాల నిపుణులను, ప్రజా సంఘాల నేతలను, అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర నేతలను ఆహ్వానించి ఆంధ్రప్రదేశ్ సమాగ్రాభివృద్ధిపై రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం 26 జిల్లాలలో ఆయా జిల్లాల సమగ్రా అభివృద్ధిపై సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం తెలుగు ప్రజలు పోరాడి మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రమును 1953 అక్టోబర్ 1న ఏర్పాటు చేసుకున్నారని, విశాలాంధ్ర ఉద్యమ ఫలితంగా తెలుగు వారందరూ కలిసి ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 1956 నవంబర్ 1న ఏర్పాటు చేసుకోవడం చారిత్రాత్మకమైనదన్నారు. శాసనమండలి విప్ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత మూడు సంవత్సరాల కాలంలో పరిపాలన వికేంద్రీకరణ వైపు వేగంగా అడుగులు వేస్తూ వలంటీర్ వ్యవస్థ, సచివాలయాలను, 26 జిల్లాల ఏర్పాటుతో పాటు సంక్షేమ పథకాలను కోట్లాదిమంది ప్రజలకు చేరుస్తున్నారని వివరించారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగంతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి, దీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు యడ్లపల్లి కృష్ణ, రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ పి.రామ చంద్రరాజు, జన చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి సలీం మాలిక్, కార్యదర్శి కంది పున్నారెడ్డి, వైసీపీ నాయకులు ఆసం సంజీవరెడ్డి, తుల్లూరు సూరిబాబు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతి రావు, ప్రముఖ సాహితివేత్త డాక్టర్ వి.శింగరావులు పాల్గొన్నారు.

సరికొత్త రకాలతోనే ఆరోగ్య అభివృద్ధి



విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులు తమ పరిశోధనలతో రూపొందించే సరికొత్త వరి రకాలు భవిష్యత్‌లో ప్రపంచ ఆరోగ్య అభివృద్ధికి తోడ్పడుతాయని ఫిలిప్పైన్స్‌లోని ఐఆర్ఆర్ఐ రీసెర్చ్ యూనిట్ లీడర్ డాక్టర్ నేసే శ్రీనివాసులు అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్మాటిక్స్, స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్ విభాగాల ఆధ్వర్యంలో 'ఫ్రాంటీర్స్ ఇన్ న్యూట్రిషన్, మెడికల్ జీనోమిక్స్ అండ్ డ్రగ్ డిస్కవరీ(ఇన్‌బిక్స్-22)' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను రెండో రోజు ఘనంగా నిర్వహించారు. ముఖ్య ఉపన్యాసకులుగా వర్చువల్ విధానంలో హాజరైన డాక్టర్ నేసే శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం మానవాళికి తక్కువ చక్కెరలున్న(లో గ్లైసమిక్) ఇండెక్స్ బియ్యం రకాలు అవసరమన్నారు. వీటిని వారి బృందం డెవలప్ చేసిందని, వీటిని వినియోగించడం వలన మధుమేహం, ఇతర వ్యాధులను నివారించవచ్చునని తెలియజేసారు. హైదరాబాద్‌లోని ఎన్ఐఎన్ బీసీ డివిజన్ సైంటిస్ట్-జీ హెడ్ డాక్టర్ భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విటమిన్ లోపం ఉన్నవారిపైన డయాబెటిక్ రెటినోపతి, రెటినోటిస్ పిగ్మెంటోసా అనే వ్యాధులు ఏవిధంగా ప్రభావితం చూపుతాయో వివరించారు. కేరళలోని అమృత యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ డాక్టర్ బిపిన్ జి.నాయర్ మాట్లాడుతూ యాంటీమైక్రోబయాల్ రెసిస్టెన్స్‌తో పాటు యాంటీబయాటిక్స్‌కు ప్రత్యామ్నాయంగా పనిచేసే ఫేజ్ థెరపీ(వైరల్ థెరపీ) ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. జబల్పూర్‌లోని ఐసీఎంఆర్-ఎన్ఐఆర్‌టీహెచ్ సైంటిస్-ఈ డాక్టర్ పుష్పేంద్ర సింగ్ కుష్టు వ్యాధిపై ప్రసంగించారు. పంజాబ్‌లోని ఐఎన్ఎస్‌టీకు చెందిన సైంటిస్ట్-డీ డాక్టర్ జిబన్ జ్యోతి పాండా నానోటెక్నాలజీపైన విద్యార్థులు పరిశోధనలు చేయాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన శివాలయం అసిస్టెంట్ కమిషనర్

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని శివాలయం అభివృద్ధిపై కేంద్రానికి నివేదించాలని మంగళవారం విజయవాడలోని గెస్ట్ హౌస్‌లో పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజాను స్థానిక శివాలయం అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆలయ వేద పండితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మంత్రి రోజాకు ఫోన్లో మాట్లాడి ప్రసాదం స్కీం ద్వారా ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారని ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రోజా ఈ విషయం కేంద్ర దృష్టికి తీసుకెళ్లి ఆలయ అభివృద్ధి సహకరిస్తానని తెలిపినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

జిల్లాను ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి అన్నారు. 67వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సాయుధ పోలీస్ దళాలు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్థసారధి, జిల్లా ప్రజాపరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, జేసీ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ) శివనారాయణ శర్మ, అడిషనల్ ఎస్పీలు కోటేశ్వరరావు, శ్రీనివాసరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు కారణభూతులైన మహానుభావులందరికీ నమస్సుమాంజలి సమర్పిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, ముస్తఫా, కిలారి వెంకట రోశయ్య, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర మద్య విమోచన ప్రచార కమిటీ ఛైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర పూజల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కోలా భవానీ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్ర శేఖరరావు, డిప్యూటీ కలెక్టర్ భాస్కర నాయుడు, గుంటూరు రెవెన్యూ అధికారి ప్రభాకర రెడ్డి, కలెక్టరేట్ ఏఓ పూర్ణచంద్రరావు, పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు, తూర్పు మండల తహశీల్దార్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

అమూల్ పాల ఉత్పత్తిని ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: జగనన్న పాల వెల్లువ పథకాన్ని మండలంలో రైతులను, మహిళలను చైతన్యం చేసి అమూల్ పాల ఉత్పత్తిని ముందుకు తీసుకెళ్లాలని ఎంపీడీవో దాసరి అనురాధ కోరారు. ఈ పథకం వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గొల్లపాలెంలో జరిగిన కార్యక్రమంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పాడి గేదెలు ఉన్న ప్రతి డాక్రా మహిళా సభ్యురాలు రైతులను చైతన్యం చేసి అమూల్ పాల కేంద్రంలో పాలు పోసేందుకు కృషి చేయాలని సూచించారు. పాలు పోసే రైతులే అమూల్ సంస్థ యజమానులుగా గుర్తిస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి మెల్కియా, వెలుగు సిసి లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి నాయిక్, డ్వాక్రా మహిళలు, వార్డు మెంబర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న రంగస్థల నటులు నాయుడు గోపి

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకానికి చెందిన రంగస్థల నటుడు నాయుడు గోపికి రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా నాయుడు గోపి అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెదకాకాని గ్రామానికి చెందిన తాతినేని తోసేమోహన్ నాయుడు, ధనుంజయరావు, షేక్ సుభాని, పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

7న ఆశ్రమంలో జ్వాలాతోరణం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలో గుంటూరు రోడ్‌లోని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం, స్వామివారి పల్లకి సేవ, లక్ష దీపారాధన ఉత్సవాలను ఈ నెల 7న ఆశ్రమంలో నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ ధర్మకర్త మఠాధిపతులు లలితాంబ మాతాజీ మంగళవారం తెలిపారు. ఆశ్రమంలో కార్తీక మాసోత్సవాలు అక్టోబర్ 26 నుంచి ప్రారంభమైనాయని ఆమె తెలిపారు. ఆశ్రమంలో మాలధరించిన స్వాములకు కార్తీక మాసమంతా భిక్ష ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రహణానికి ముందు జరుగుతున్నా జ్వాలాతోరణంనకు ఏంతో విశిష్టత ఉందన్నారు. జ్వాలాతోరణలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆమె కోరారు.

కార్యవర్గం సమైక్యంగా సమర శంఖం పూరించాలి

విశాలాంధ్ర-తెనాలి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు కార్పెట్లు పరచి కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని, పెట్టుబడి దార్లకు ఊడిగం చేస్తున్నారని, కార్మిక వర్గం ఒక తాటిపైకి వచ్చి సమర శంఖం పూరించాలని ఏఐటీయూసీ మాజీ అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం రెండో రోజు ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తెనాలి కమీషన్ మర్చంట్స్ ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సభకు ఏఐటీయూసీ తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు గురుబ్రహ్మం అధ్యక్షత వహించారు. కృష్ణ తన ప్రసంగంలో దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భవించిందని అన్నారు. ఎందరో మహానుభావులు వాళ్ళ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని వారికి జోహార్లర్పించారు. గురు బ్రహ్మం మాట్లాడుతూ దేశ సంపద మొత్తాన్ని బీజేపీ ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి వ్యక్తులకు తాకట్టు పెడుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్, గంగవరం, కృష్ణపట్నం, పోర్టులు, నెల్లూరు థర్మల్ ప్లాంట్, తదితర ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ ప్రైవేటుకు కట్టబెట్టడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. రాబోయే కాలంలో కార్మికులు చైతన్యవంతులై పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సభా ప్రారంభంలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం నాయకులు కోటిరెడ్డి, యం.శ్రీకాంత్, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-తాడికొండ : మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం జరిగింది. పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ కస్తూరిబాయి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వనమా వేణుగోపాలరావు బూసెట్టి వెంకటేశ్వరరావు, కాకుమాని సీతారామయ్య, మాజేటి స్వామి, చుండూరు నాగేశ్వరరావు, పి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

తెనాలి : భాషా ప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కొరకు పొట్టి శ్రీరాములు అమరులయ్యారని, ఆయన త్యాగ ఫలితంగానే ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీకగా ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు జరిగిందని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మంగళవారం బోసురోడ్డులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, గుంటూరు కోటేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు, యువజన సంఘం, వాసవి సేవాదళ్, దేసు శ్రీనివాసరావు, మద్దాల శేషాచలం, ఉప్పల వరదరాజులు, గొడవర్తి సాయి హరేరాం, తదితరులు పాల్గొన్నారు.

తెనాలి : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయుని 58రోజుల అకుంఠిత నిరాహార దీక్ష ఆత్మ బలిదానం వల్ల తెలుగు వారికి ప్రత్యే ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని, ఆయన జీవితం స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఓ వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుంటూరు : భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని తెలుగు దేశం పార్టీ గుంటూరు అర్బన్ అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. స్థానిక 6వ డివిజన్‌లోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని చెప్పారు. తెలుగు వారంతా ఒక్కటిగా ఉండాలన్న సంకల్పంతో అమరజీవి ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతురాజు సమత, ఈరంటీ వరప్రసాద్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, కొనకళ్ళ సత్యం, పోతురాజు చంద్ర శేఖర్, షేక్ ఫీజ్, చౌదరి శ్రీను, కొండెపు శేఖర్ యాదవ్, మహ్మద్ సీఫ్, తల్లం శేఖర్, బండ్లమూడి మధు, రేగుల పరందమయా తదితరులు పాల్గొన్నారు.

హరీష్ కుటుంబానికి ఎమ్మెల్యే ఓదార్పు..

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని గొల్లపాలెం గ్రామానికి చెందిన చుక్కా హృదయరాజు కుమారుడు హరీష్(26) గుండెపోటుతో ఆదివారం సాయంత్రం మృతి చెందిన సమాచారం తెలుసుకున్న తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మంగళవారం గ్రామానికి చేరుకొని హరీష్ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. హరీష్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. హరీష్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని ఈ సందర్భంగా తెలిజేశారు. హరీష్‌కు భార్య రోజారాణి ఉన్నారు. వైస్ ఎంపీపీ గుమ్మడి చంద్రం, గొల్లపాలెం సర్పంచ్ దాసరి మొల్కియా, మండల వైకాపా నాయకులు మార్పుల శివరామిరెడ్డి, గఫార్, అంజిరెడ్డి, దాసరి సురేష్, రంజన్‌బాబు, చిన్నప్ప, తదితర నాయకులు ఎమ్మెల్యే వెంట పాల్గొని నివాళులర్పించారు.

అగతవరప్పాడులో బాదుడే బాదుడు

విశాలాంధ్ర-పెదకాకాని : అసత్యాల పునాదుల మీద, అరాచక శక్తులతో నిర్మితమై కల్పిత ఆరోపణలు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు, ఉద్యోగ, వ్యాపార, ఉపాధి, వ్యవసాయ రంగాలు కూదేలవ్వటమే కాక, ప్రభుత్వం అధిక పన్నులతో పేదలను వేదిస్తున్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఖరికి నిరసనగా పెదకాకాని మండలం అగతవరప్పాడు గ్రామ టీడీపీ మంగళవారం సాయంత్రం చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించింది. టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఆర్థిక ఇబ్బందులు అభివృద్ధి లేమిలతో ఇక్కట్లు పడుతున్న ప్రజలను ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణానికి చెందిన **శిఖాకొలను పెద్దన్న S/o. శిఖాకొలను సుబ్బారావు**కు చెందిన **ది.11/11/2010**న జారీ కాబడిన పాస్‌పోర్ట్ నెం. **J1254587** ను రెన్యువల్ చేయించుటకు జిరాక్స్ తీయించుటకు మోటార్ సైకిల్‌పై పట్టణంలోని ఎన్‌జీఓ హోమ్ సెంటర్‌కు వెళ్ళి చూసుకొనగా నా పాస్‌పోర్ట్ ఎక్కడో జారిపడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల **శిఖాకొలను పెద్దన్న**, సంగం బజారు, డో.నెం.7-4-55 అడ్రస్‌లో అందజేయగలరు.

TENALI MUNICIPALITY
E-procurement Shot Tender Notice

EPTC NIT No.15/2022-2023/ GGMP Grant & General Fund
Online tenders are hereby invited from the contractors /contracting agencies for No. of Works : 7 for the amount of Rupees in E.C.V. **Rs.65.65** Lakhs. The tender document is available for download from **Dt : 01-11-2022 (04.00pm)** onwards and last date for bid submission is Dt : 04-11-2022 (4.00pm) & 09-11-2022 (04.00pm) through Further details can be seen at 'e' procurement market Place i.e., **"www.apeprocurement.gov.in"**

COMMISSIONER, TENALI MUNICIPALITY

In the Court of the Hon'ble I Addl. Senior Civil Judge, Guntur
IA No: 346/2021 IN IA No: 473/2019
IN O S No: 192/2019

Between :
M.Krishna Kumari - Petittioner
And
M. Rama Devi And Others - Respondents

To
R3 M. Praveen Kumar
S/o. Mallikarjuna Rao
R4 M. Amarnadh Chowdary
S/o. Mallikarjuna Rao Both are R/o. D.no: 268, Tikkireddypalem Village, Pratipadu mandal, Guntur Dist.

పై నెంబరు దావాలో **IA No: 473/2019** పిటిషను దాఖలు చేయగా 1వ రెస్పాండెంటు M.రమాదేవి స్థానంలో వారసులుగా మిమ్ములను 3 మరియు 4వ రెస్పాండెంట్స్‌గా మిమ్ములని చేర్చమని **IA No: 346/2021** నెంబరు గల పిటిషను దాఖలు చేయగా, సదరు పిటిషనులో మీకు నోటీసు నిమిత్తము **ది.29-11-2022** తేదీన వాయిదా వేయబడినది. కనుక మీరు పై తేదిన అనగా **ది.29-11-2022న** ఉదయం **10.30 గం॥లకు** పైకోర్టు ముందు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. అట్లు కానిచో, మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : **29-11-2022**

K. Siva Rama Prasad
Advocate For Petittioner/Plaintiff, Guntur

In the Court of the Hon'ble I Addl. Senior Civil Judge, Guntur
IA No: 347/2021 IN O S No: 192/2019

Between :
M.Krishna Kumari - Petittioner
And
M. Rama Devi And Others - Respondents

To
R3 M. Praveen Kumar
S/o. Mallikarjuna Rao
R4 M. Amarnadh Chowdary
S/o. Mallikarjuna Rao Both are R/o. D.no: 268, Tikkireddypalem Village, Pratipadu mandal, Guntur Dist.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది M.రమాదేవి స్థానంలో వారసులుగా మిమ్ములను 3 మరియు 4వ ప్రతివాదులు చేర్చమని **IA No: 347/2021** నెంబరు గల పిటిషను దాఖలు చేయగా, సదరు పిటిషనులో మీకు నోటీసు నిమిత్తము **ది.29-11-2022** తేదీన వాయిదా వేయబడినది. కనుక మీరు పై తేదిన అనగా **ది.29-11-2022న** ఉదయం **10.30 గం॥** లకు పైకోర్టు ముందు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. అట్లు కానిచో, మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : **29-11-2022**

K. Siva Rama Prasad
Advocate For Petittioner/Plaintiff, Guntur

NOTICE
BEFORE THE HON'BLE DIST. CONSUMER DISPUTES REDRESSAL COMMISSION:: GUNTUR
P.P No:12/2021 in C.C No: 64 of 2016

Between:
Kothamasu Rama Devi - Petitioner/Complainant
And
M/s.Mahaveer Vasavi Constructions **(Reg.No:83/2012),** Guntur, Rep.by its Managing Partner Nidamanuri Gurivisetty and Others - **Respondents/Opposite Parties**

To,
R-1/Opp. Party No-1: M/s.Mahaveer Vasavi Constructions **(Reg.No:83/2012),** Guntur, Rep.by its Managing Partner **Nidamanuri Gurivisetty, S/o.Late Koti Raghavaiah,** R/o.Door No:12-17-49, Somuvari Street, Kothapet, Guntur.

పై నెంబరు **C.C** లో 1వ రెస్పాండెంటు/1వ అపోజిట్ పార్టీ అయిన మీకు గౌరవ కమిషన్ వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున గౌరవ కమిషన్ వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:17-11-2022న ఉ. గం.10-30 ని.లకు** పై తెలిపిన శ్రీయుత కమిషన్ వారి యెదుట మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
వాయిదా తేది:17-11-2022

(శ్రీయుత కమిషన్ వారి అనుమతిలో)
శిఖా బాల కోటేశ్వరరావు,
ఆత్మకూరి ప్రేమ సాయి,
పిటీషనరు/కంప్లైనెంట్ తరపు అడ్వకేట్స్,
గుంటూరు, 1/7 బ్రాడీపేట, గుంటూరు.

గాంధీ, పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి గాంధీ బొమ్మ సెంటర్‌లో ఆర్యవైశ్య నాయకులు కపలవాయి శ్రీనువాసరావు, కపలవాయి వెంకటేశ్వర్లు సన్స్ మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాలు తయారు చేయించారు. ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవంబర్ ఒకటిన అధికారికంగా రాష్ట్ర అవతరణ దినోత్సవంగా ప్రకటించారన్నారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోసం పోరాటాలు, నిరాహారదీక్షలు చేసి రాష్ట్రాన్ని సాధించి అమరులైన పొట్టి శ్రీరాములు జ్ఞాపకాలు ఆయన త్యాగాన్ని, పోరాటాన్ని గుర్తెరిగే విధంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం వాసవీ యూత్ విద్యార్థులకు నోట్సుబుక్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎస్.యల్లమంద, ఎంపీపీ సునీత సాయి శంకర్, సర్పంచ్ చాట్ల శాంతరమేష్, కె.సూర్యనారాయణ, కె.వెంకటప్పయ్య, కె.అప్పారావు, పల్లె ప్రసాద్, కర్నాటి సుబ్బారావు, ఉన్నం పెద్దబాయి, అంజీగారి మల్లయ్య, బ్రోకర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపుర నిర్మాణ స్థల పరిశీలన

విశాలాంధ్ర-దుర్గి : అడిగొప్పల గ్రామంలో వేంచేసియున్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మ వారి దేవస్థానంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఏడంతస్తుల రాజగోపురం, కాటేజెస్ నిర్మాణ స్థలాన్ని కర్నూల్ దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, గుంటూరు దేవాదాయ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.మాధవరెడ్డి మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహ బాబు పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికేట్ల తయారీ ముఠా అరెస్ట్

విశాలాంధ్ర-నరసరావుపేట : వివిధ యూనివర్సిటీలకు చెందిన ఎంబీఏ, బీటెక్ డిగ్రీలకు సంబంధించిన నకిలీ సర్టిఫికెట్లను తయారుచేసి అమ్మకాలు నిర్వహిస్తున్న నరసరావుపేటకు చెందిన ఇద్దరు యువకులను వన్ టౌన్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రవి శంకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో యువకులను ప్రవేశపెట్టి, వివరాలు వెల్లడించారు. పట్టణంలోని ప్రకాష్ నగర్‌కు చెందిన దోప్పల పొడి శ్యామ్ ప్రసన్నకుమార్ అలియాస్ సన్నీ, గురవాయపాలెం గ్రామానికి చెందిన శాఖమూరి వెంకట రామారావులు ముఠాగా ఏర్పడి పట్టణంలో తాము నిర్వహిస్తున్న నెట్ సెంటర్‌లో యూనివర్సిటీలకు సంబంధించిన నకిలీ సర్టిఫికెట్లను తయారుచేసి రూ.10 వేలు నుంచి రూ.20 వేల వరకు అమ్మకాలు నిర్వహిస్తున్నారు. సమాచారం మేరకు వన్ టౌన్ సీఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నెట్ సెంటర్‌పై దాడి చేసి సామగ్రిని, సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

ఫిట్ జి పోటీల్లో గీతమ్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వినుకొండ : జాతీయస్థాయిలో గత నెల అక్టోబర్ 16న నిర్వహించిన ఫిట్ జి పరీక్ష పోటీలలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణవేణిలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.కోటిరెడ్డి మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు వచ్చే నెల డిసెంబర్‌లో నిర్వహించనున్న ఫిట్ జి పరీక్ష పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. జాతీయస్థాయిలో 1000 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం, పట్టాభి సీతారామయ్య తెలుగు వారికి ఒక రాష్ట్రం ఉండాలని కోరుతూ చేసిన విస్తృత పర్యటనలతో పాటు పలువురు మహనీయుల ప్రాణ త్యాగాల కారణంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం 67వ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. తొలుత ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి, ఇంచార్జ్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ నవరాష్ట్రంగా ఏర్పాటు అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో నేటి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిపాలన ప్రజల దగ్గరికి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సాధ్యమని అన్నారు. మన ముందు ఉన్న సవాళ్లను అధిగమించి నూతన పల్నాడు జిల్లా అభివృద్ధికి అవసరమైన మార్గాలను అన్వేషించాలన్నారు. జిల్లాకు మెడికల్ కాలేజీ, ఆధునిక హాస్పిటల్స్, విశ్వవిద్యాలయం త్వరలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. శాసన మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఆవశ్యకతను వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ స్ఫూర్తి అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ప్రశంసించారు. కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఏర్పాటైన తర్వాత తొలిసారిగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న కృషితోపాటు పల్నాడు జిల్లా అభివృద్ధికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు అంబటి రాంబాబు, విడుదల రజిని, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు అంశంపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. అనంతరం వేడుకల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సందర్శించి అభినందనలు తెలిపారు. పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మర్రెడ్డి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు, టీడీపీ నాయకులు అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శివుని బొమ్మ సెంటర్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ సమైక్య రాష్ట్ర అవతరణకు ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం గొప్పదని, ఆయన్ను ప్రతి ఆంధ్రుడూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వనమా సాంబశివరావు, అత్తులూరి సుబ్బారావు, గట్టుపల్లి సత్యనారాయణ, కొత్తమసు మెహర్, శిఖకొల్లి సూర్యనారాయణ, గుర్రం సుబ్రహ్మణ్యం, దేసు శ్రీను, కోదూరి రాము, వనమా పవన్, కాకుమాను వెంకట్రావు, రంగనాయకులు, నాగవరపు ప్రసాద్, కాకుమాను శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు వినుకొండలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములని అన్నారు. దేశభాషల సమున్నతికి ఆత్మబలిదానం గావించిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములుని, భాషా ప్రయుక్త రాష్ట్రాల అవతరణకు మూల పురుషుడని కొనియాడారు. వారి సేవలను గౌరవం ఇస్తూ ముఖ్యమంత్రి జగన్ నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేశారన్నారు. స్వతంత్ర సమర యోధులపైన జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న గౌరవం అలాంటిదని అన్నారు.

అప్పుల బాధ తాళలేక యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-శావల్యాపురం : అప్పుల బాధ తాళలేక మనస్థాపంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైటర్ కిరణ్ కుమార్ వివరాల మేరకు బొందిలిపాలెం గ్రామంలోని కొత్తూరులో నివాసముంటున్న ఇర్లా కొండయ్య ఆటో నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు వేణుగోపాల్(21) ఐటీఐ పూర్తిచేసి తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు. తండ్రికి తెలియకుండా గ్రామంలో కొంతమంది దగ్గర అప్పుగా తీసుకున్నాడు. అప్పును తీర్చలేక మనస్థాపానికి గురై అక్టోబరు 23వ తేదీన ఎలుకల మందు తాగాడు. కుటుంబసభ్యులు వినుకొండలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్టోబరు 29వ తేదీ వరకు అక్కడే చికిత్స పొందిన వేణుగోపాల్ పరిస్థితి విషమించడంతో గుంటూరులోని జీజీహెచ్‌కి తరలించారు. చికిత్స పొందుతూ వేణుగోపాల్ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందాడు. గుంటూరులోనే మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అందజేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు శావల్యాపురం పోలీస్ స్టేషన్‌లో కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైటర్ కిరణ్ కుమార్ తెలిపారు.

పట్టణంలో బాదుడే బాదుడు కార్యక్రమం

విశాలాంధ్ర-వినుకొండ : బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా వినుకొండ పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఇక పట్టణ, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. వినుకొండ పట్టణంలోని 30వ వార్డులో పలు కాలనీలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని వైసీపీ ప్రభుత్వం విద్యుత్, ఆర్టీసీ, ఆస్తి పన్నులపై పేద ప్రజల నడ్డి ఎలా విరుస్తుందో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ క్లుప్తంగా వివరించారు. పట్టణ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మిర్చికి వదలని 'బొబ్బర' బెడద..

భారమైన పెట్టుబడి
కష్టాల కడలిలో రైతన్న

విశాలాంధ్ర-వెల్దుర్తి : ప్రతి ఏడూ కాలం కలిసి వస్తుందనే ఆశతో భూమి తల్లిని నమ్ముకొని ముందడుగు వేయడం రైతన్నకు పరిపాటి. ఆ రైతుని అపహాస్యం చేస్తూ వాతావరణం వెన్నెముక విరిగేలా తన పని తను చేసుకొని వెళ్లిపోతోంది. నమ్ముకున్న భూమి తమకు ఏదో ఒక రోజు న్యాయం చేస్తుందని ఆశతో కాడిని వదలకుండా తన పని తాను చేసుకొని పోవడం రైతుకు మామూలే. అసలు విషయానికి వస్తే ఎగువ పల్నాడు ప్రాంతంలో రైతులు వర్షాన్ని, బోరు బావులను నమ్ముకొని వ్యవసాయం చేస్తారు. అయితే వాతావరణంలో వచ్చిన సమూల మార్పుల వలన అధిక వర్షపాతం నమోదై వేసిన పంటలు చేతికి అందకుండా రైతును అప్పుల పాలు చేస్తోంది. ఈ ప్రాంతంలోని వ్యవసాయదారులు ఎక్కువగా మే నెల నుంచి పత్తి పంటను సాగు చేసి పండిన పంటను తీసుకున్న తర్వాత ఆ స్థానంలో మిర్చి పంటను సాగు చేస్తారు. ముదురు పత్తిలో ఎంతో కొంత రైతన్నకు మిగులుబాటు ఉంటుంది. మిగిలిన మొత్తానికి మరికొంత పెట్టుబడి వేసుకొని మిరప పంటను నాటుతారు. రమారమి ఎగువ పల్నాడు ప్రాంతంలో సుమారు 25 వేల హెక్టార్ల వరకు మిర్చి పంట సాగు చేసే అవకాశం ఉంది. ఎకరా మిర్చి పంటను సాగు చేయాలంటే సుమారుగా రూ.1.50 లక్షల పైచిలుకు పెట్టుబడి అవుతుంది. అనేక వ్యయ ప్రయాసలకోర్చి వ్యవసాయం చేస్తుంటే అలవికాని తెగుళ్లు వచ్చి దానిని అదుపు చేయడానికి పడరాని పాట్లు పడుతున్నారు. రోజు మార్చి రోజు పురుగు మందు చల్లినా ముడత ఏ మాత్రం తగ్గని పరిస్థితి. ఈ అవకాశాన్ని పురుగుమందు వ్యాపారులు అనువుగా తీసుకొని రైతుల జేబుకు చిల్లు పెడుతున్నారు. అప్పు తప్పనిసరి కావడంతో వ్యాపారి చెప్పిన ధరకు మందులు కొనక తప్పదు. పండిన పంట ఎంతైనా దళారీ అప్పు తీరినాక మిగిలితేనే రైతుకు. ఇన్ని బాధలు పడి వ్యవసాయం చేయాలా అనే స్థితికి రైతు వచ్చాడంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరీ ఈ విపత్కర పరిస్థితుల నుంచి వీరు గట్టెక్కెలా ప్రభుత్వమే ఆదుకోవాలి.

జిల్లాలో 52 ఆధార్ కేంద్రాల ఏర్పాటు

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : ప్రతి ఐదు సచివాలయాలకు గాను ఒక సచివాలయంలో ఆధార్ సెంటర్‌ను ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారనీ జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. కలెక్టరేట్‌లో మూడో విడత ఆధార్ కిట్స్‌ను సచివాలయ సిబ్బందికి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 18 ఆధార్ కిట్ లను పంపిణీ చేశామన్నారు. రెండో విడతలో 29 కిట్లు పంపిణీ చేశామన్నారు. మూడవ విడతలో 15 కిట్లను అర్బన్ సచివాలయాలకు పంపిణీ చేశామన్నారు. మొత్తం జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయంలో 52 ఆధార్ కిట్స్‌ను అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీడీఓ, గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ నిర్వహణ అధికారిణి వై.మహాలక్ష్మి, జిల్లా కో-ఆర్డినేటర్ ఎం.రమేష్, ఏపీ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మందులతో జీవిత కాలాన్ని పెంచవచ్చు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండలంలోని 75 త్యాళ్ళురు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అడ్వొకేసీ మీటింగ్‌లో డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ గ్రామీణ పాత్రల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్ గురించి లింక్ వర్కర్ స్కీమ్ పనిచేస్తుందని, హెచ్ఐవీ ఎలా వస్తుంది, ఎలా రాదు, అంతేకాకుండా గ్రామాల్లోని హైరిస్క్ వారిని గుర్తించి, వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడం, వారికి ముందుగా హెచ్ఐవీ స్టేటస్‌ను గుర్తించి తక్షణమే వారికి మందులు ఇప్పించడం వల్లన వారి జీవిత కాలాన్ని పెంచవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం ప్రజలకు చాలా ఉపయోగపడుతుందన్నారు. గ్రామాలలో లింక్ వర్కర్స్‌కి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్-2 సూపర్‌వైజర్ విశ్వేశ్వరరావు, పీహెచ్ఎన్, సీహెచ్ఓలు, ఎంపీహెచ్ఏ, ఎల్‌టీ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, లింక్ వర్కర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని మునుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘననివాళులర్పించారు. ఆంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై అహింసాయుత సత్యాగ్రహం ద్వారా ఆత్మబలిదానం చేసిన అమరజీవి శ్రీరాములని ముఖ్యఅతిథిగా పాల్గొన్న అమరావతి ఎంపీడీఓ పి.మాధురి అన్నారు. ప్రతి తెలుగువాడు నిత్యం స్మరించుకోదగిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని ఎంఈఓ ఎం.శ్రీనివాసరావు అన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి త్వరితగతిన పనులను పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాజా, ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య, వీఆర్వో సదానంద్, పీసీ చైర్‌పర్సన్ ఎం.మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజారంజకంగా జగన్ పాలన

విశాలాంధ్ర-వినుకొండ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది మే 18వ తేదీన శావల్యాపురం మండలం కనమర్లపూడిలో ప్రారంభించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 100 రోజులు నిర్విరామంగా నిర్వహించామని చెప్పారు. ఇప్పటివరకు 44 గ్రామసచివాలయాల పరిధిలో 120కు పైగా గ్రామాల్లో ఇంటింటికి తిరిగామని అన్నారు. ప్రజల్లో ముఖ్యమంత్రి పరిపాలన, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఎంపీపీ జయశ్రీ వెంకటరామి రెడ్డి, మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు గుండాల స్వెనోమ్, కౌన్సిలర్ షేక్ షకీలా పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రభుత్వ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని పశుసంవర్ధక శాఖ బాపట్ల జిల్లా డీపీహెచ్ఓ డా.హనుమంతరావు అన్నారు. మంగళవారం మండలంలోని ప్రజ్ఞం గ్రామంలో నిర్వహించిన పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో మాట్లాడారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో సబ్సిడీ సౌకర్యం ఉందన్నారు. దీంతో రైతులకు టీఎంఆర్ (సమీకృత దాణా) పై 75 శాతం, జొన్న విత్తనాలపై 75 శాతం, చాఫ్ కటర్ 2 హెచ్పి - 3 బ్లేడెడ్స్ 40 శాతం రాయితీ పై ఇవ్వడానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పశువులలో తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ రేపల్లె ఏడి డా.నరేంద్ర, కూచినపూడి పశువైద్యాధికారి ఎం.హేమ ప్రియ, ప్రజ్ఞం సర్పంచ్ బసవపూర్ణమ్మ, పాడి రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన పశు వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల్లో పాడి రైతులకు అందుబాటులో ఉంటూ పశువులకు మెరుగైన పశు వైద్య సేవలు అందించాలని పశుసంవర్ధక శాఖ బాపట్ల జిల్లా డీపీహెచ్ఓ డా.హనుమంతరావు సూచించారు. మండలంలోని కూచినపూడి పశు వైద్యశాలను మంగళవారం అయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. పశు వైద్య సేవలు విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా పనిచేయాలని చెప్పారు. రైతుల సహకారంతో వైద్యశాలలో చిన్న చిన్న మరమ్మతులు ఉంటే చేయించాలన్నారు. పాడి రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి, పశుమత్య దర్శిని గురించి గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ రేపల్లె ఏడి డా.నరేంద్ర, పశు వైద్యాధికారి ఎం.హేమ ప్రియ, సిబ్బంది ఉన్నారు.

పురుగుల మందు సేవించి ఒకరి ఆత్మహత్య

విశాలాంధ్ర-కొల్లూరు : పురుగుల మందు సేవించి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొల్లూరు మండల పరిధిలోని సుగ్గున లంకలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తుంగల నరేష్ (34) కౌలు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం గ్రామంలో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకోవడంతో స్థానికులు గమనించి అతని తల్లిదండ్రుల సాయంతో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించాడు. వైద్యశాల నివేదిక ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఉండాలి: లక్ష్మయ్య

విశాలాంధ్ర - బాపట్ల : విద్యార్థి దశ నుంచే రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఉండాలని డీసీఆర్బీ డిఎస్పీ గోలి లక్ష్మయ్య తెలిపారు. జిల్లా పోలీస్, రవాణాశాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా రోడ్డు భద్రత అవగాహన సదస్సు బాపట్ల మండలంలోని ముత్తాయిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్, మరుపోలువారిపాలెం హైస్కూల్‌లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలుపై అవగాహన కల్గించారు. ఈ సందర్భంగా జి.లక్ష్మయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వలన మరణించే వారి సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ప్రతి శనివారం నో యాక్సిడెంట్ డే గా నిర్వహిస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలపై, రోడ్డు భద్రత నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో వాహన వేగాలను నిరోధించడానికి స్పీడ్ బ్రేకర్లు, ఇసుకతో నింపిన డ్రమ్ములు ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాల వలన గాయపడి మరణించే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వ్యక్తిని వెంటనే హాస్పిటల్‌కు తరలిస్తే వారి ప్రాణాలు కాపాడిన వారవుతామని తెలిపారు. కొంత మంది ఉరుకులు పరుగుల జీవితంలో రోడ్డు ప్రమాదం చూసినా కూడా పట్టించు కోకుండా వెళ్లిపోతున్నారని దీంతో ప్రభుత్వం గుడ్ సమారిటన్ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్ట ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఆ సంఘటనతో సంబంధం లేకపోయినా ఏ ప్రతిఫలం ఆశించకుండా సహాయం చేసిన వారిని గుడ్ సమారిటన్ అంటారన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన ఒక గంటలోపు గాయపడిన వ్యక్తిని హాస్పిటల్‌లో చేర్చిన గుడ్ సమారిటన్‌కు నగదు బహుమతిగా ఇస్తారని విద్యార్థులకు తెలిపారు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారన్నారు. తప్పనిసరి ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించాలన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు పాఠశాలలకు వచ్చే సందర్భాలలో పాటించవలసిన రోడ్డు భద్రత నియమాల గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు, డిటిఆర్‌బి ఇన్స్పెక్టర్ మాలకొండయ్య,డి.టి.ఆర్.బి ఎస్సై కే.రత్నం పలువురు అధికారులు పాల్గొన్నారు.

కాపు కులానికే కళంకంగా మారిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : రాష్ట్రంలో జన సైనికుడు పవన్ కళ్యాణ్ పవర్ పెరిగిపోతుందని భయంతో వైసీపీ కాపులు కుట్ర పన్నుతున్నారని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైసీపీ కాపులపై తీవ్ర విమర్శలను గుప్పించారు. ఈ సందర్భంగా జన సైనికులు శివన్నారాయణ మాట్లాడుతూ కాపులు ఊసే పట్టించుకుని వైసీపీ ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ అడ్డుకోవడం వారి తరం కాదని అన్నారు. విదేశీ విద్యా హక్కుల కోసం రాజమండ్రిలో ఏర్పాటుచేసిన కాపు నాయకుల సమావేశం దేనికి నిదర్శనమని ఆయన ప్రశ్నించారు. జనసేన పార్టీ అధినేత ప్రజలచే ఆదరణ పొందుతున్న నాయకుడు గనుక ఈ రాష్ట్రంలో జనసేన పార్టీ భవిష్యత్తులో అధికారం చేపడుతుందని వైసీపీ కాపులకు వెన్నులో వణుకు పుడుతుందని జనసేన నాయకులు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సుజిత్, గోగనాది శేషు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులను యాప్‌లో నమోదు చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకాన్ని వర్తింపజేసేందుకు ఆరోగ్యశ్రీ కార్డుదారులను కేంద్ర ప్రభుత్వం పొందుపరచిన ఆయుష్మాన్ భారత్ యాప్‌లో నమోదు చేయాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. స్థానిక గ్రామసచివాలయంలో వలంటీర్లతో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వం అందజేసిన జాబితాలోని లబ్దిదారులందరి చేత వలంటీర్లు బయోమెట్రిక్ వేయించి యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. అమ్మవడి, వైఎస్సార్ చేయూత, వాహనమిత్ర, కాపునేస్తం పథకాల ద్వారా ఈ ఏడాది మండలంలో 690 మందికి కొత్తగా లబ్ది చేకూరిందని, వారందరి చేత వలంటీర్లు ఈకేవైసీ చేయించి, వలంటీర్స్ టెస్ట్ మోనియల్స్ ద్వారా ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెపుతున్న వీడియోలను యాప్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కోమటినేని అశోక్‌చౌదరి, ఏఎన్ఎం నాగలక్ష్మి, మహిళా పోలీస్ పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు మంగళవారం ఘన నివాళులర్పించారు. వాసవిక్లబ్ అధ్యక్షులు కూరాళ్ళ రవికుమార్ ఆధ్వర్యంలో రథం సెంటర్‌లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘముల రాష్ట్ర మాజీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా, ఉప సర్పంచ్ బూర్లె రాం ప్రసాద్, వాసవిక్లబ్ సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు, సిహెచ్.వెంకటేశ్వరరావు, ఎం.సాంబశివరావు, జగన్నాధరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎంపిపి డి.లలితకుమారి, జడ్పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాసంకరిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి. చంద్రశేఖర్, ఈఓపిఆర్‌డి సిహెచ్, శేఖర్, సూపిరింటెండెంట్ జలజ, సర్వేయర్ బి. శ్రీనివాసరావు ఆర్.ఐ. శివరామకృష్ణ, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణపై ప్రజల హర్షం..

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండల కేంద్రమైన భట్టిప్రోలు ప్రధాన బస్టాండ్ వద్ద నుంచి అద్దేపల్లి మసాదు వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణకు మంగళవారం సర్వే అధికారులు సర్వే చేపట్టారు. బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రధాన బస్టాండ్ వద్ద నుంచి చావలి సెంటర్ మీదుగా అద్దేపల్లి మసీదు వరకు 1918 గ్రామ ఎఫ్ఎంబి ఆధారంగా సర్వే చేపట్టినట్లు సర్వే ఇన్ స్పెక్టర్ లోకేనాథ్ తెలిపారు. భట్టిప్రోలు గ్రామంలో ప్రధానంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్డు విస్తరణ ఒక్కటే మార్గమని రోడ్డు విస్తరణ చేపట్టాలంటూ గ్రామస్తులు జిల్లా స్థాయి అధికారులకు విన్నవించారు. ప్రజల అభ్యర్థన మేరకు అధికారులు తీసుకున్న నిర్ణయంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అమరజీవి త్యాగఫలితమే ఆంధ్ర రాష్ట్రం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగానే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ అవిర్భవించిందని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ 70వ వేడుక సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు ఘన నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నాడు మద్రాస్ రాష్ట్రంలో వున్న తెలుగు మాట్లాడే పదకొండు జిల్లాలను ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యాలన్న డిమాండ్‌తో పొట్టి శ్రీరాములు అక్టోబరు 19, 1952లో మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారన్నారు. పట్టు వీడకుండా తన నిరాహార దీక్షను కొనసాగించి రాష్ట్ర సాధన కొరకు ఆత్మార్పణ చేసుకున్నారన్నారు. అప్పటి ప్రధాని నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు అంగీకరించి బాషా ప్రతిపాదికన 1953 నవంబర్ 1 ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుచేశారన్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రజల దుస్థితి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను గురించి గుర్తు చేసుకున్నారు. ప్రపంచలో ఎక్కడ ఉన్న తెలుగు ప్రజలు చరిత్రలో ఎప్పటికి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని మర్చిపోలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ పి.మహేష్, డి.సి.ఆర్.బి డీఎస్పీ జి.లక్ష్మయ్య, డీపీఓ ఎఓ వై.శివప్రసాద్ రావు, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎమ్.మురళి కృష్ణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఎన్.కిషోర్ బాబు, వెల్ఫేర్ అర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్, అడ్మిన్ అర్.ఐ ఎల్.మన్మధరావు, డీపీఓ, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAFAUTH AHMED KHAN KHYROON BEE** (Old Name) W/o. **SHAIK AKBAR BASHA,** R/o. D.No.5-15-4/1, 2/14th Lane, Brodipet, Guntur - 522002, Guntur District, A.P. Have changed my name to **SHAIK KHYROON BEE** (New Name). Hereafter my name is known as **SHAIK KHYROON BEE**.

CHANGE OF NAME

I, **AKBAR BASHA** (Old Name) S/o. SHAIK BASHA, R/o. D.No. 5-15-4/1, 2/14th Lane, Brodipet, Guntur - 522002, Guntur District, A.P. Have changed my name to **SHAIK AKBAR BASHA** (New Name). Hereafter my name is known as **SHAIK AKBAR BASHA**.

LOSS OF PASSPORT

I, **GRANDHE GAJALAKSHMI** W/o **SANTHA RAO**, R/o. D.No 7-2-65, Srirampuram, Narasaraopet town, Palnadu District, A.P. I lost my Original Passport No.**J9822710**. While I was going to Narasaraopet town to Srirampuram on motor bike and carry some other documents and my Passport suddenly misplaced. If anybody found it please inform me Cell: **9849922525**.

CHANGE OF NAME

I, **Lakshmana Kumar Gourneny** (Old Name), S/o. Satyanarayana Gourneni, R/o. Flat No. A2, Avani Grand Apartment, 2nd Lane, Rajendra Nagar, Guntur-522 006, Guntur Dist., A.P. My name has been changed to **LAKSHMANA KUMAR GOURNENI** (New Name). Here after my name is known and called as **LAKSHMANA KUMAR GOURNENI.**

LOSS OF PASSPORT

I, **GRANDHE SANTHA RAO** S/o **VENKATESWARLU**, R/o. D.No 7-2-65, Srirampuram, Narasaraopet town, Palnadu District, A.P. I lost my Original Passport No.**J3904790.** While I was going to Narasaraopet town to Srirampuram on motor bike and carry some other documents and my Passport suddenly misplaced. If anybody found it please inform me Cell: **9849922525**.